# నరకము

రచన :
శ్రీ వి. శంకరయ్య.

**************************************************************

పడుచుదనంలో నా జీవితం కళకళలాడుచుండెను. వృద్ధుత్వము వచ్చిన తర్వాత నా జీవితమును చూచి నేను ఏడువాలో నవ్వాలో తెలియదు. అందులో దుఃఖము లేదు. సుఖమూ అసలే లేదు. మరి ఏమిటి? అదియే నరకము వుంది. పడుచుదనము సుఖము...ఆహా ముసలితనం నరకము...భలే!

పడుచుదనంలో యవ్వనం వుడికి పోతు పొంగుచుండెను, కాని అదే ముసలితనములో ఒక బొమ్మగా నిలిచింది.

నా దృష్టి యందు జీవితం అను పదము యొక్క భావము సంపాదన కాదు. నిజమే సుఖమని అంటారే అది పచ్చి అబద్ధం. ఒట్టి కల్పన మాత్రమే. అందుకే నన్నడగండి. ఒక సంవత్సరమనగా కఠినమైన రోజులు కఠినమైన రాత్రులు కలిసి 365 రోజులు. మరి! ఒకటి, రెండు, పది, ఇరవై అది కాదు. 60 ఏడు వాన్ని అడగండి. నా అనుభవాన్ని అడగండి, నా యొక్క దుర్బలత్వమును అడగండి. అదే జీవితం యొక్క అర్థము. ఓహో కాదు. ఆ... నవ్వు కాదు. విచారము, స్వర్గము కాదు, నరకము. అదే నిజం బాల్యములో పదిహేను సంవత్సరాలు ఘోర తపస్సు చేసి ఏమి సాధించాను. పడుచుదనములో సర్వనాశనము చేశాను. పడుచుదనము 20 ఏళ్ళ వరకు ఎప్పుడు డబ్బు వెనకాల లేక అందము వెనకాల కాదు. ఆశల కోసం. అది కాదు మనసు కోసం పరుగులు తీశాను. కాని ఏమి లాభం?

అందుకే నన్ను అడగండి. జీవితం అనగా గుండెలు బాదుకొని చెప్పుచున్నాను. అదే.. **న...ర...కము.**

ఆ రోజు నేను వీధిగుండా పోతున్నాను. కొందరు రౌడీ యువకుల దృష్టి నా మీద పడినది. అందులో ఒకడు అంటున్నాడు—

''జరగండి'' ''జరగండి'' ఈ జంతువు అడవినుండి పారిపోయి మన వూరిలోనికి వచ్చిందే! నేను చాల ఆశ్చర్య పడ్డాను.

అంత కోతిలా వున్నానే! ఈ ముసలివాళ్ళ గతి ఇంతేనా?

మొత్తానికి వాళ్ళు చెప్పిన మాటలు నా చెవిలో మూల మ్రోగినవి. ఐనా ముసలితనము వచ్చింతర్వాత జీవితము అంటే మనిషి కోతిగా మారటమే. ''అందుకే మనిషి కోతి నుండి వుద్భవించాడు అని అంటారు మన పెద్దలు''

ఐనా నేను నా యొక్క అవయవాలు సరిచేసి ఆ యువకులతో అన్నాను, ముష్టి వెధవలు! ఈ రోజు నా వీపు వాలింది కదూ! ఈ రోజు నా కళ్ళు మందముగా కనబడుతున్నవి. అంతే కాదు. ''చెవికూడా సర్గ్గా వినపడటం లేదు. మీరనుకోకండి ఈ ముసలి వాడికి వినపడదని, కనపడదని అనుకొంటున్నారు కదూ! కానీ అంతా తెలుసు.''

''బాబుల్లారా మీరింకా పిల్లలే!'' మీకు అనుభవం లేదు. మీరు తెలుసుకొండి. తెలుసు కోకపోతే చెబుతాను వినండి—

ప్రతి మనిషి జీవిస్తే ''జవాన'' అవుతాడు. ప్రతి పడుచువాడు త్వరగా స్వర్గానికి పోకపోతే-ఒకానొక రోజు అతడు కూడా కోతిగా మారుతాడు.

నేను చెప్పే ప్రతిమాటకు మీరు బాధపడవద్దు వయసున్న యువజనుల్లారా, ఇప్పుడున్న

వెయ్యి మందిలో 999 మంది వారికి కావలసిన బట్ట, తిండి, సెంటు, సువాసన సోపు, పౌడర్, పాలిస్, నాటకం, సినిమా కోసం కావలసిన డబ్బు అంతా ముసలోడు సంపాదించిందే కదా! ఇప్పుడు కూడా సంఘంలో దయ, దాక్షిణ్యము, ప్రేమ, అనురాగం వీటన్నిటికి కఠోర హృదయము కలవాడే ఆ ముసలోడు. కానీ ఇప్పుడున్న భావిపౌరులు భోగములతో తూలతూగుతు బొట్టి సన్యాసులే—

ముత్తానికి ఈ మాటలు వారు విన్నారో లేదో వెధవలు పరుగెత్తండి—పరుగెత్తండి.

ఆంజనేయులుగారు బెకబెక లాడుతు వస్తున్నారు.

ఆ యువకులు ల...లా...ల...అంటు పరుగెడి పోతున్నారు. నేను పిచ్చివాడిలా నిలబడి నవ్వాలో ఏడవాలో అని అర్థంకాక వారు చెప్పినట్లుగా ఒక కోతిలా దగ్గుతూ ముందుకు పోసాగాను.

* * *

ఆ సమయంలో ఒకానొక రసభరితమైన స్వప్నము నా ఎదుట నిలిచింది. అది నేను పెళ్ళి అవకముందే చేసిన వెధవ పని. నాకు ఒకరోజు ప్యాకాటాడాలని అనుకున్నాను. ఇంటిలో తిండి వుండనీ వుండకపోనియ్ ఫర్వా లేదు. సంఘం నన్ను చూచి ఏడవనియ్ లేక నవ్వనియ్ దాంతో అనవసరం ఇలా చాలా మంది యువకులు తన జీవితాన్నే సర్వనాశనం చేసుకుంటున్నారు.

నాకు 60 ఏళ్ళు అనుభవం వున్నా, నా వెంట్రుకలు తెల్లగా వున్నా, ముడుచుకుపోయినా, చర్మము వున్నప్పటికిని వణకుతున్న చేతులున్నా, వంగిన వీపు చచ్చిన మనసు వున్నప్పటికినీ, నాకు పడుచుదనపు మందు కావాలి. అట్టివారు వున్నా నేను వారికి కావలసిన ధనమును ఇవ్వగలను.

ప్రతి సంవత్సరము వసంత ఋతువు వస్తుంది కదూ! పడుచువాళ్ళు ఆ ఋతువులో హనీమూన్ గరుపుతారు. కాని నేను చిన్నపోయిన ముఖముతో కళ్ళు ఆర్పి అర్పి ఈ ప్రపంచాన్ని కోతిలాగా చూస్తూ వుంటాను.

అప్పుడు నేను నా మీద అసహ్యించుకొని భగవంతుడిని ప్రార్థిస్తు నా జీవితం యొక్క తీగలను తెంపివేయమని కోరుచుంటాను. భగవంతుడా సమయం దాటిపోవుచున్నది. నా మీద దయచేయి, నా జీవితానికి, సంఘానికి, అందరితోనూ, నా హృదయానికి అల్లుకో పోయి నా తీగలను త్రెంపివేయి...ఇదే నా ఆఖరి వాఖ్యము.

